

మేడ్చల్ రూరల్: మేడ్చల్ మండలంలోని ఎల్లంపేటలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్ :మర్రిపల్లిగూడలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డీటీవో సందీప్ రెడ్డి తదితరులు

# ప్రజాపాలనకు ప్రజాదరణ

- మొత్తం 23,757 దరఖాస్తులు
- మేడ్చల్‌లో అడిషనల్ కలెక్టర్ పరిశీలన

**మేడ్చల్ జోన్ బృందం, జనవరి 3:** ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంనియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతోంది. బుధవారం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి దరఖాస్తు చేసుకున్నారు. మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్, ఎల్లంపేట గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించారు. దరఖాస్తులను ఎలా నింపుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు అధికారులు రశీదును అందించాలని, దరఖాస్తుదారులు ఏ ఏ పథకానికి దరఖాస్తు చేశారనే వివరాలు ఫారంలో టిక్ చేయాలని సూచించారు.డబిల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్ సందర్శించారు. ఎంపీడీవో పద్మావతి, తహసీల్దార్ శైలజ పర్యవేక్షణలో కొసాగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజి తా రాజమల్లారెడ్డి, సర్పంచ్‌లు గీతా భాగ్యరెడ్డి, వెన్నెల రామకృష్ణుడు, ఏవో అర్చన, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని 15 వార్డుల్లో కమిషనర్ రాములు పర్యవేక్షించారు. ఘట్‌కేసర్ మండల పరిధి మర్పల్లిగూడలోప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులను పూర్తి చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని డిప్యూటీ తహసీల్దార్ సందీప్ రెడ్డి కోరారు. సర్పంచ్ మంగమ్మ, ఉప సర్పంచ్‌నరేశ్, వార్డుసభ్యులు శ్రీకాంత్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని 16 వార్డులు, శామీర్‌పేట మండలం శామీర్‌పేట, మజీద్‌పూ ర్, మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్, అనంతారం గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీరణ కార్యక్రమాలను ఎంపీడీవోలు వాణి, వత్సలాదేవి, తహసీల్దార్‌లు సత్యనారాయణ, వాణిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాలమణి, మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు అశోక్‌రెడ్డి, సాయిబాబు, పంచాయతీ కార్యదర్శులు మౌనిక, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కిశోర్‌యాదవ్, మల్లేశ్, కో ఆప్షన్ సభ్యుడు ముజీబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

| మున్సిపాలిటీ | వచ్చిన దరఖాస్తులు |
|---|---|
| మేడ్చల్ | 1179 |
| గుండ్లపోచంపల్లి | 323 |
| తూంకుంట | 472 |
| నాగారం | 1358 |
| దమ్మాయిగూడ | 1464 |
| ఘట్‌కేసర్ | 716 |
| పోచారం | 696 |
| జవహర్‌నగర్ | 2040 |
| పీర్జాదిగూడ | 1736 |
| బోడుప్పల్ | 2996 |
| మొత్తం | 12,980 |
| **మండలం** | **దరఖాస్తులు** |
| మేడ్చల్ | 2090 |
| శామీర్‌పేట | 2145 |
| మూడుచింతలపల్లి | 1247 |
| ఘట్‌కేసర్ | 1696 |
| కీసర | 3599 |
| **మొత్తం** | **10,777** |

## జిల్లా స్థాయి సలహా కమిటీలో సభ్యులకు ఆహ్వానం

**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 3:** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తూ, సలహాలు, సూచనలు ఇవ్వడానికి ప్రస్తుతం జిల్లా కమిటీలో పని చేయుటకు ప్రభుత్వం గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థల నుంచి సభ్యులగా చేర్చుకొనేందుకు ఆసక్తి కలిగిన వారిని ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.రఘునాథ్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గలవారు ఈనెల 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు పూర్తి ధ్రువపత్రాలతో కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు డిప్యూటీ డెమో వి.అంజయ్య ఫోన్ నంబర్ 9490138813 సంప్రదించాలని సూచించారు.

## వైద్యం వికటించి వ్యక్తి మృతి

**పీర్జాదిగూడ, జనవరి3:** వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన వెంకటేశ్‌గౌడ్ (45) భార్య వైష్ణవి,ఇద్దరు పిల్లలతో స్థానికంగా ఉంటున్నాడు. గతనెల 30న వెంకటేశ్‌కు రోడ్డుప్రమాదం జరిగింది.

చికిత్స కోసం పీర్జాదిగూడలోని శ్రీకర దవాఖానలో చేర్పించారు. ఆపరేషన్ చేసిన వైద్యులు మూడో రోజులు దవాఖానలో ఉంచుకుని మంగళవారం అర్ధరాత్రి సమయంలో మృతి చెందాడని తెలిపారు. దీంతో మృతుడి బంధువులు దవాఖాన వద్ద బైఠాయించి వైద్యుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రాజకీయ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు.

## పిల్లలకు విధిగా టీకాలు వేయించాలి

**ఘట్‌కేసర్,జనవరి3:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బాలాజీనగర్‌లోని బస్తీ దవాఖానలో చిన్నపిల్లలకు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లకు విధి టీకాలను వేయించాలని సూచించారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



శామీర్‌పేట: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను తూంకుంట మున్సిపాలిటీ, మూడుచింతలపల్లి మండలాల బీఆర్ఎస్ శ్రేణులు రవీందర్‌గౌడ్, శేఖర్‌చారి, రూరల్ మండలాల యువజన అధ్యక్షుడు నీరజ్‌గౌడ్, అర్జున్, అజయ్‌కుమార్, సత్యనారాయణగౌడ్, వెంకటేశ్ బుధవారం ఆమె కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంను కలిసిన శ్రీకాంత్‌యాదవ్



జవహర్‌నగర్:నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జవహర్‌నగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు.



## సావిత్రిబాయి పూలేకు ఘననివాళి

మేడ్చల్ కలెక్టరేట్: సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా పీఆర్‌టీయూటీఎస్ కీసర మండలం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విట్టల్, ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట)లో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్, అధ్యాపకులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బోడుప్పల్, జనవరి3:** కరోనా విస్తరిస్తున్న నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బోడుప్పల్ 11వ డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్యచక్రపాణిగౌడ్ కోరారు. బుధవారం డివిజన్ పరిధిలోని హేమానగర్ రోడ్డునంబర్10లో గతకొన్ని రోజులుగా పేరుకుపోయిన మట్టికుప్పలు, చెత్తాచెదారాన్ని జేసీబీతో ఆమె తొలగించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చక్రపాణిగౌడ్, శ్రీనివాస్, లడ్డుబాయ్,రామకృష్ణ, రాజీవ్, రాజు, ఉన్నారు



మట్టికుప్పను జేసీబీతో తొలగిస్తున్న కార్పొరేటర్ శ్రీవిద్యచక్రపాణిగౌడ్

## ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటాం..



ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న సుశీల కుటుంబసభ్యులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 3:** ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకుంటామని మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మండల పరిధి ఎదులాబాద్ పంచాయతీ పోచమ్మ బస్తీకి చెందిన పిలాయిపల్లి సుశీల అనారోగ్యంతో ఓ దవాఖానలో చికిత్స పొందింది. ఆమె వైద్య ఖర్చులు రూ.4 లక్షలు అయ్యింది. ఈ విషయాన్ని మండల రజక సంఘం అధ్యక్షుడు నాగేశ్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి వివరింగా దవాఖాన యాజమాన్యంతో మాట్లాడి ఉచిత వైద్య సేవలు అందించేలా వారిని ఒప్పించారు. దీంతో మల్లారెడ్డికి నాగేశ్‌తో పాటు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

## ఆడబిడ్డ పెండ్లికి పుస్టెమట్టెలు అందజేత



పుస్టెమట్టెలు ప్రదానం చేస్తున్న మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి

**మేడ్చల్ రూరల్, జనవరి 3:** పేదింటి ఆడబిడ్డ పెండ్లికి మేడ్చల్ మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి పుస్టె మట్టెలు ప్రదానం చేశారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన చిగురు బీరప్ప కూతురు భాగ్యలక్ష్మి పెండ్లి కుదిరింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ తన వంతుగా బుధవారం పుస్టెమట్టెలను అందజేశారు.

## పలు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర



మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**మేడ్చల్ రూరల్, జనవరి 3:** మేడ్చల్ జిల్లా పరిధి మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్, సైదోనిగడ్డ తండాలో బుధవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వైస్ ఎంపీపీ వెంకటేశ్, సర్పంచ్‌లు మహేందర్, సుజాత కిషన్, ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, అర్బన్ జిల్లా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

## అయోధ్య రాముడి అక్షింతల వితరణ

**మేడ్చల్ రూరల్/ఘట్‌కేసర్,జనవరి3:** అయోధ్య రాముడి అక్షింతలను పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో,మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్, ఎల్లంపేట గ్రామాల్లో బుధవారం ఇంటింటికీ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండల్‌రెడ్డితో పాటు,వైస్ చైర్మన్ రెడ్యానాయక్,కమిషనర్ వేమన రెడ్డి, నాయకులు, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, నాయకులు జగన్‌గౌడ్, భాగ్యరెడ్డి, గణేష్, సత్యనారాయణ, అశోక్ పాల్గొన్నారు.అనంతరం అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



మేడ్చల్ రూరల్: ఎల్లంపేట గ్రామంలో రామతీర్థ క్షేత్ర అక్షింతలతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు